01ATP19F_01ATP19F.qxd 19-12-2025 PM 11:12 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు : 04

తిమ్మసముద్రం పారిశ్రామిక వాడలో మరిన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

తిమ్మసముద్రం పారిశ్రామిక వాడలో మరిన్ని సౌకర్యాలు మెరుగుపరిచి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు ఇస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు ఆయన నియోజకవర్గం పరిధిలోని తిమ్మసముద్రం గ్రామపంచాయతీ మజారా గ్రామం బాల వెంకటాపురంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రైతుల సమస్యలపై అధికారులు ద్రుష్టి సారించి ఎప్పటి కప్పుడు వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఉదయం నుంచి పింఛన్ల కోసం, రెవెన్యూ సమస్యలు, ఇళ్ల కోసం, ఇంటి పట్టాల కోసం, రాస్తా సమస్యలు, పాఠశాలలో మౌళిక వసతులు లేవని, అది కూడా మూడు చోట్ల నిర్వహిస్తున్నారని, విద్యుత్ సమస్యలు, గ్రామ స్థాయిలో ఆసుపత్రి భవనం లేదని ఇలా సమస్యలతో వచ్చిన వారి వినతులను స్వయంగా స్వీకరించి అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారం అయ్యేలా చూసి తనకు పరిష్కారం అయింది లేనిది తెలపాలని సూచించారు. గ్రామాల్లో పంచాయతీ నిధులు ఉన్నప్పటికి గ్రామాల్లో తాగునీటి సౌకర్యాలు సరిగా లేకపోవడం, వీధి లైట్లు వేయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని 10 రోజుల్లోగా బోరు వేయించి మోటారు బిగించి నీళ్లు అందించాలని అలాగే వీధి లైట్లు వారంలోగా వేయించి పూర్తి చేయాలని తెలిపారు..గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రతిష్ట కోసం తన వంతుగా 50 వేల రూపాయలు అందజేశారు. ఇప్పటికే గ్రామంలో 2.40 కోట్లతో సీసీ రహదారులు వేయించామని, శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో పాఠశాల కోసం అక్కడికి వెళ్లి స్థలం పరిశీలించి అవసరమైతే కొంత స్వంత నిధులు కూడా ఇస్తామని తెలిపారు..తిమ్మసముద్రం ఇండస్ట్రీయల్ పార్కులో ఇప్పటికే మంచి పరిశ్రమలు వచ్చాయని త్వరలోనే ఏర్పాటు కాబోతున్నాయని, అందులోనే చిన్న పాటి కూటీర పరిశ్రమల కోసం భూమి కేటాయించామని తిమ్మసముద్రం ఇండస్ట్రీయల్ పార్కులో మెరుగైన మౌళిక వసతులు కల్పించి ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

మంత్రి నారా లోకేష్ రాజ్యాంగాన్ని చదవాలి

- ఎర్రబుక్కును పక్కన పెట్టి మంచి పరిపాలన అందించండి

- హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ విజ్ఞప్తి - గోరంట్ల మాధవ్‌కు పోలీసుల నోటీసులు


గుంటూరు జిల్లాలో పోలీస్ స్టేషన్‌లో హాజరైన మాజీ ఎంపీ గోరంట్ల

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా అక్రమ కేసులు పెట్టడం, వేధించడం మానడం లేదని, ఇప్పటికైనా మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్కును పక్కనపెట్టి మంచి పరిపాలన అందించేందుకు కృషి చేయాలని వైసిపి నేత, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ విజ్ఞప్తి చేశారు. పోలీసులు జారీ చేసిన నోటీసులపై గుంటూరు జిల్లా పోలీస్ స్టేషన్‌కు శుక్రవారం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ స్వయంగా హాజరై వివరణ ఇచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొదలుకొని గ్రామస్థాయి వైసీపీ కార్యకర్తల వరకు పోలీసులు వేధించడం మానడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని, కూటమి ప్రభుత్వాన్ని, మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రశ్నించారని కారణంతో కూడా కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఏదైనా సమస్యలకు ప్రశ్నిస్తే నేరం అనుకుంటున్నారని, కేసులు పెడితే భయపడతారు అనుకుంటున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా మంత్రి నారా లోకేష్ రాజ్యాంగాన్ని చదువుకుని రాజ్యాంగం ప్రకారం ప్రజలకు మంచి పరిపాలన అందించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్

విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్ ,మరుగుదొడ్లను పరిశుభ్రత పరిశీలిస్తున్న దృశ్యం,విద్యార్థులతో విద్యా పాటవాన్ని అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి కొత్తచెరువు మండలంలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని భోజన నాణ్యత, విద్యార్థుల హాజరు వివరాలు, వసతి సదుపాయాలను సవివరంగా తనిఖీ చేశారు. అనంతరం కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటిస్తూ, లెక్కల మాస్టార్ పాత్రలోకి వెళ్లి వారికి ఉత్సాహం కల్పించారు. అధికారిగా మాత్రమే కాకుండా గురువుగా వ్యవహరించిన కలెక్టర్ విద్యార్థుల్లో ప్రేరణను నింపారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థుల గదులు, వంటశాల, భోజన ఏర్పాట్లు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, పరిశుభ్రత పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, వసతి సౌకర్యాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వారి విద్య పాఠవాన్ని పరీక్షించడానికి విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. పరిశుభ్రత, భోజనం నాణ్యతలో అలసత్వం వహించవద్దని, వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాలాంజనేయులు, వసతి గృహ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సముచిత న్యాయం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి మండలం పెడపల్లి పంచాయతీలోని ఈద్గా మైదానంలో ముస్లింలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,ఆర్డీఓ సువర్ణ తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు అవుతోందని అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు. ఈప్రభుత్వంలో ముస్లిం మైనార్టీ వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. పెడపల్లి ఈద్గా నిర్మాణం చేపట్టి ముస్లిం అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముస్లింల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కానీ స్థానిక ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అభినందించారు.తాను 2014 నుంచి 2017 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఒక హిందువునైన నాకు రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి గా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి, నియోజవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడబల్లి సింగల్ విండో అధ్యక్షులు విజయకుమార్,వెంగళమ్మా చెరువు సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ,మాజీ జడ్పిటిసి శ్రీ రామ్ నాయక్,జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మండల మాజీ ఉపాధ్యక్షులు బొమ్మయ్య, పుల్లప్ప ,పలువురు ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కుతంత్రం..

బాధితుల ఆక్రోశం..!

- తమ పూర్వీకుల భూమిని కట్టబెట్టేస్తున్నారని నిరసన - యాడికి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల నిరసన,తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డితో వాదిస్తున్న బాధిత కుటుంబాలు


రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాధిత కుటుంబ సభ్యులతో తీసుకున్న వాంగ్మూలం

యాడికి(తాడిపత్రి),డిసెంబరు19,ప్రభాతవార్త: ఏళ్ల తరబడి తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న భూమిని వేరొకరికి అన్యాక్రాంతం చేసేలా రెవెన్యూ అధికారులు పన్నిన కుతంత్రాన్ని పసిగట్టిన బాధితుల ఆక్రోశం శుక్రవారం కట్టలు తెంచుకుంది. యాడికి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వేములపాడుకు చెందిన బాధితులు రెవెన్యూ అధికారుల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వేములపాడు మజారాలోని సర్వే నం. 140లోని 6.90 ఎకరాల విస్తీర్ణమున్న భూమి తమ పూర్వీకుడైన ఉల్లికంటి కుళ్లాయప్పకు భూ పంపిణీ కింద ఇచ్చారని, 1972 నుంచి తామే అనుభవంలో ఉన్నామని, అయితే ఆన్‌లైన్‌లో నమోదు కాక పోవడాన్ని సాకుగా చూపి ఇతరులకు కట్టపెట్టే ప్రయత్నం చేస్తున్నారని రెవెన్యూ అధికారులపై వారు మండి పడ్డారు. ఉల్లికంటి కుళ్లాయప్ప వారసులైన ఆరుగురు సంతానానికి సంబంధించిన కుటుంబ సభ్యులు వారి వద్దనున్న ఆధారాలను ప్లకార్డులుగా చేసుకొని చేతపట్టుకొని నిరసన నినాదాలు చేశారు. సదరు భూమికి 20 మందికి పైగా వారసులం ఉంటే ఆరుగురిని మభ్యపెట్టి సంతకాలు చేయించుకొని మిగిలినవారి నోరు కొట్టాలని రెవెన్యూ అధికారులు చూస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములపాడు రెవెన్యూ గ్రామ పొలం సర్వే నంబరు 140లోని 6.90 ఎకరాల భూమి వెబ్‌ల్యాండ్ నందు మిగులు భూమిగా నమోదైందని, దానిని రెగ్యులర్ ఖాతాగా మార్చి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని వి.కొట్టాలపల్లికి చెందిన సావిత్రమ్మ కోరినట్లు, ఆర్.సి. నెంబరు బి-509-2025 తో నోటీసు జారీ చేసి గ్రామ సచివాలయం నందు 06.10.2025వ తేదీన ప్రదర్శించినట్లుగానూ, దీనికి ఎలాంటి అభ్యంతరాలు లేవని గ్రామస్థుల స్థానే ఉల్లికంటి కుళ్లాయప్ప వారసులు ఆరుగురితో మాత్రమే వాంగ్మూలం తీసుకొని 28.10.2025న ఆర్ఐ రికార్డు చేయడం వంటి తతంగాన్ని చూస్తుంటే తాము అనుకున్నవారికి ఆ భూమిని రెవెన్యూ అధికారులు కట్టపెట్టే యత్నం చేస్తున్నారని ఎవరికైనా ఇట్టే అర్థమై పోతుంది. దీన్ని పసిగట్టిన ఉల్లికంటి కుళ్లాయప్ప ఇతర వారసులు శుక్రవారం యాడికి తహసీల్దార్ కార్యాలయం వద్దకు తరలి వచ్చి గంటసేపు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తాము తమ వద్దనున్న రికార్డులను తీసుకొని తహసీల్దార్ కార్యాలయం వద్దకు వస్తే ఇవన్నీ దొంగవని, ఇలాంటివి ఎన్నైనా తయారు చేయవచ్చని తమని హేళన చేస్తున్నారని బాధితులు తహసీల్దార్‌పై మండి పడ్డారు. తమ భూమిని ఎవరైతే రెవెన్యూ అధికారుల ద్వారా కాజేయాలని చూస్తున్నారో వారే తాము రెవెన్యూ అధికారులకు రూ. 3 లక్షలు ఇచ్చామని బాహాటంగా చెబుతున్నారని, డబ్బు తీసుకొని తమకు అన్యాయం చేయొద్దని మేము రెవెన్యూ అధికారులను ప్రాధయపడితే...మాకు ఎవరూ డబ్బు ఇవ్వలేదని, జగన్ కూడా రూ. కోట్లు తిన్నాడని చాలా మంది అంటున్నారని, అయినంత మాత్రాన నిజాలవుతాయా అంటూ రెవెన్యూ అధికారులు తమను ఎగతాళి చేస్తున్నారని బాధితుడు కుళ్లాయప్ప వాపోయాడు. గంట సేపు మహిళలు, యువకులు, కుటుంబ సభ్యులందరూ కలసి నిరసన నినాదాలు చేసిన తర్వాత తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి బయటకు వచ్చి వారిని సముదా యించే ప్రయత్నం చేశారు. దీంతో వారు ఆయనతో వాగ్వాదానికి దిగారు. సదరు సర్వే నంబరులోని బ.రా.విని ఇప్పటి వరకు ఎవరి పేరున మార్చలేదని, కావాలంటే కార్యాలయంలోని కంప్యూటర్‌లోనే రికార్డులు పరిశీలించుకోవచ్చని ఆయన తెలియజేయడంతో వారు శాంతించారు. బాధితుల తరపున కొందరు దళిత సంఘాల నాయకులు కంప్యూటర్‌లో ఆన్‌లైన్ రికార్డులు పరిశీలించి ప్రస్తుతానికి ఎలాంటి మార్పులు చేవట్టలేదని గ్రహించి. తదుపరి ఎలాంటి మార్పులు చేపట్టినా అడ్డుకోవచ్చని బాధితులకు సూచించారు. దీంతో వారు ఆందోళన విరమించి వెనుదిరిగారు.

ఃవి.కొట్టాలపల్లికి చెందిన సావిత్రమ్మకు, ఉల్లికంటి కుళ్లాయప్ప వారసులైన కొందరికి మధ్య కుదిరిన ఒప్పంద పత్రంలో సదరు భూమిని ఆమె పొందడానికి రూ. 6 లక్షలు చెల్లించు లాగానూ, ఒప్పంద సమయంలో రూ. 1లక్ష చెల్లించు లాగానూ, తక్కిన మొత్తం రూ. 5 లక్షలు వీఆర్‌వో, ఆర్ఐ, ఎమ్మార్వోల సమక్షంలో వాంగ్మూలంపై కుళ్లాయప్ప వారసులు సంతకం చేసినప్పుడు చెల్లించులాగానూ అగ్రిమెంట్‌రాసుకోవడం విశేషం. ఈఅగ్రిమెంట్‌ను పరిశీలించిన ఓరెవెన్యూ అధికారి తమ హోదాలను సూచించే పదాలను తొలగించి, మరో అగ్రిమెంట్ సరిచేసి రాసుకోండని ఆమెకు సలహా ఇవ్వడం, వీఆర్వో,ఆర్ఐ,ఎమ్మార్వో పదాలు లేకుండా మరో అగ్రిమెంట్ రాసుకోవడం గమనార్హం. ఈ విషయాలన్నీ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడం విశేషం.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తాం

- ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి రూరల్ మండలం లోని కుమ్మరవాండ్లపల్లిలో ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లు పెద్ద ఎత్తున పక్కా గృహాలు కావాలని దరఖాస్తులు వచ్చాయ న్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరిస్తు న్నామన్నారు. పక్కా గృహాలకు గడువు అయిపోయిందని, అయినప్పటికీ ఉన్నతాధికారులతో మాట్లాడి పున:ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుం టామని అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు మంజూరుచేస్తా మన్నారు. బంగారు లక్ష్మణ్ కాలనీలో ఇప్పటికే కొంత మందికి నివేష స్థలాలు ఇచ్చారని వాటిని కూడా క్రమబద్ధీకరించి పక్కా గృహాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దారు, ఎంపిడిఓకు ఆదేశించారు. కాలనీలో తాగునీటి సమస్య ఉందని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే సమస్యను పరిష్కరించాలని, గ్రామీణనీటి సరఫరా అధికారులను ఆదేశించారు. కొంత మంది వైసిపి నేతలు విమర్శలు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. అవాస్తవాలు మాట్లాడితే తాట తీస్తామని హెచ్చరించారు. ప్రజల మద్యలో ప్రజల మన స్సు చూరగొన్నవాడే నిజమైన నాయకుడని వలస పక్షుల్లాగ వచ్చి (వీరాపురం పక్షుల్లాగా) విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకో మన్నారు. కదిరి నియోజక వర్గం లోని ఆరు మండలాల్లో మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో ఏ ఇంటిలో ఏ సమస్య ఉందని తనకు తెలుసునని, వాటిని పరిష్కరించి స్థానిక సంస్థల్లో కూడా అన్ని పంచాయితీలు, మున్సిపల్ వార్డులను కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, స్వచ్ఛాంధ్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కన్నీటి వీడ్కోలు మధ్య ముగిసిన డాక్టర్ రామసుబ్బయ్య అంత్యక్రియలు

అనంతపురం, డిసెంబర్ 19, (ప్రభాతవార్త బ్యూరో)

ప్రజల డాక్టర్ గా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన రిటైర్డ్ అనంతపురం ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ వై రామసుబ్బయ్య మృతదేహానికి కన్నీటి వీడ్కోలు మధ్య శుక్రవారం అంత్యక్రియలు జరిగాయి. గుత్తి రోడ్ లోని హరిచంద్ర ఘాట్ లో జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి భారీ ఎత్తున అభిమానులు, బంధుమిత్రులు హాజరయ్యారు. రాంనగర్ లోని స్వగృహం వద్ద నుంచి హరిచంద్ర ఘాటు వద్ద వరకు జరిగిన అంతిమయాత్ర లో పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,ప్రజా సంఘాలు వారు, డాక్టర్లు, హెల్త్ సిబ్బంది , సామాన్య ప్రజలు పాల్గొని శ్రద్ధాంజలి ప్రకటించారు. డాక్టర్ రామసుబ్బయ్య చేసిన సేవలను పలువురు కొనియాడారు.

సమస్యల పరిష్కారం కోసం వార్డుల పరిశీలన

కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న తలారి గౌతమి సోమశేఖర్

కళ్యాణదుర్గం పురపాలక సంఘం పరిధిలోని వార్డులలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్న ప్రయత్నంలో స్థానిక చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ వార్డుల పరిశీలనను శుక్రవారం ప్రారంభించారు. ఆమె పురపాలకసంఘం పరిధిలోని నాలుగు,ఐదు వార్డులలోశుక్రవారం పర్యటించి స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆయా కాలనీలలో ప్రజలు మంచినీటి వసతి డ్రైనేజీ సమస్యల పైన ఫిర్యాదు చేశారు అలాగే వీధిదీపాల ఏర్పాటు కూడా చేపట్టాలని సూచించారు ఇందుకు ఆమె వారికి బదులిస్తూ సమస్యల పరిష్కారం మరియు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి గుడ్ మార్నింగ్ కళ్యాణదుర్గం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ప్రజలు తమ సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే అధికారులతో చర్చించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకొని పురపాలక సంఘం ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనంలో రాళ్లు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాయితీ విత్తన వేరుశనగలో రాళ్లు దృశ్యం

రైతులకు రబీ పంటల సాగు కోసం రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ చేసిన ఏపీ సీడ్స్ అధికారులు మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం దగ్గర రైతులు తీసుకున్న వేరుశనగ లో ఒక కేజీ పైగా రాళ్లు ఉన్నాయంటూ రబీ విత్తన వేరుశెనగ రైతులకు 30 కేజీల బ్యాగ్ రూ 1656 రైతులకు ఇవ్వగా అందులో ఒకకేజీపైగా రాళ్లు ఉన్నాయంటూ రైతులు సోషల్ మీడియా లో ఏపీ సీడ్స్‌లో ఉన్న రాళ్లను సామాజిక మాధ్యమాలలో పంపించారు రైతుల తీసుకొన్న విత్తన వేరుశనగ లో రాళ్లు ఉండడం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు రాళ్లు ఉన్న విత్తన వేరుశనగను అందించిన అధికారులపై చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

కంబదూరు ,డిసెంబర్ 19, ప్రభాతవార్త

బహిరంగ వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు వివిధ నేరాల్లో పట్టుకున్న 9 ద్విచక్ర వాహనాలకు జిల్లా ఎక్సైజ్ అధికారి రామ్మోహన్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. వేలం పోటీ దారులు వేలంలో పాల్గొని వాహనాలను దక్కించుకున్నారు. 8 ద్విచక్ర వాహనాలను విక్రయించగా రూ.1,39,830 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ్య పల్స్ పోలియోను విజయవంతం చేయండి-ఎంపీడీఓ జిలానీభాషా

శెట్టూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

గోడ పత్రికలను విడుదల చేస్తున్న అధికారులు

ఈ నెల21న చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ జిలానీ భాషా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో పల్స్ పోలియో గోడ పత్రికలను,బ్యానర్లను, ఎంపీడీఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలో47పోలింగ్ కేంద్రాలలో 5,200 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయ్నుడలో లక్ష్యాన్ని చేరాలన్నారు.అంతే కాకుండా ఆరోగ్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్స్ పోలియో సిబ్బంది చిన్నారులు ఉన్న ప్రతి ఇంటిని సందర్శించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ లు సరిత,రఘురామరావ్,హెల్త్ సూపర్ వైజర్, పంచాయితీ కార్యదర్సులు,ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందెం రాయుళ్లు అరెస్ట్

కంబదూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అరెస్ట్ చేసిన కోడిపందం రాయుళ్ళను మీడియాకు చూపుతున్న పోలీసులు

అక్రమంగా కోడి పందాలు నిర్వహిస్తున్న రాయుళ్ళపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. కంబదూరు మండల పరిధిలోని ములకనూరు గ్రామ సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా కోడి పందాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు దాడులు చేపట్టమన్నారు. ద్విచక్ర వాహనం, కోడి పుంజు, రెండు సెల్ ఫోన్లు ,రూ. 35,150 నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేయడంతో పాటు వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో జూదాన్ని కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

- వైద్యాధికారి డాక్టర్ లావణ్య

చిలమత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 21వతేదీ ఆదివారం మండల వ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిలమత్తూరు వైద్యాధికారి డాక్టర్ లావణ్య, కోడూరు వైద్యాధికారి నికేష్‌తెలిపారు. మండలంలోని 3721మంది 05 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు 9 రూట్స్‌గా విభజించి, 82 బూతులు, 2 ట్రాన్సిట్ బూతులు, 1 మొబైల్ ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, ఆరోజు తప్పిపోయిన పిల్లలకు 22, 23 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పోలియో ఫ్రీ భారత్‌ను ఏర్పాటు చేయుటలో సహకరించాలని డాక్టర్లు కోరారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో సిహెచ్ఓ జయచంద్రకుమార్, పర్యవేక్షకులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొంటారని వారు తెలిపారు.

జిల్లా సాధించేవరకు పోరాడుతాం

నిరసన తెలుపుతున్న జిల్లా సాధన సమితి నాయకులు

హిందూపురం టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

హిందూపురం కేంద్రంగా జిల్లా సాధించేవరకు పోరాడుతామని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ఇందాద్ అన్నారు. హిందూపురం పట్టణ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని శుక్రవారం పట్టణంలోని చిన్న మార్కెట్ కూడలిలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందాద్ మాట్లాడుతూ హిందూపురం పట్టణ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను, అధికారులను అడ్డుపెట్టుకుని మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తుందని ఆరోపించారు. అధికారులు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని అన్నారు, బెదిరింపులకు అణిచివేతలకు భయపడేది లేదని జిల్లా ఉద్యమం భవిష్యత్తులో మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. గతంలో తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హిందూపురం జిల్లా చేయాలని హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ నిరసన తెలిపారు ఇప్పుడు ఉన్నది అధికారంలో మీ ప్రభుత్వమే ఎందుకు జిల్లా చేయడం లేదంటూ ఎమ్మెల్యే బాలకృష్ణను ప్రశ్నించారు. హిందూపురం పట్టణ ప్రజల ఆకాంక్షను బాలకృష్ణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి హిందూపురం పట్టణ కేంద్రంగా జిల్లా ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు శ్రీరాములు, బాలాజీ మనోహర్, శంకరయ్య, బాబావాలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు కారణమవుతున్న కల్వర్టుకు పడిన రంధ్రం..!

-వెంటనే స్పందించాలంటున్న వాహనదారులు, పాదచారులు

ప్రధాన రహదారిలోని కల్వర్టుకు రంధ్రం పడిన దృశ్యం

ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త

పట్టణంలోని లత్తవ రం గ్రామ ప్రధాన రహ దారిలో పాత భగవాన్ క్లబ్ భవనం సమీపంలో కల్వర్టుకు భారీ రంధ్రం పడటంతో వాహనదా రులు, పాదచారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డులోని మురుగునీటి కాలువపై నిర్మించిన కల్వర్టు కాంక్రీట్ కట్టడంకు కొన్ని రోజుల క్రితం రంధ్రం పడగా ఆ రోడ్డు గుండా రాకపోకలు సాగించే అనేక మంది వాహనదారులు రంధ్రాన్ని గమనించకుండా వాహనాలు నడిపి కిందపడి గాయపడుతున్నారు. సంబంధితశాఖ అధికారులు వెంటనే స్పందించి కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వాహనచోదకులు, పాదచారులు కోరుతున్నారు.

బ్రహ్మేశ్వరంపల్లి గ్రామంలో కార్డెన్‌సెర్చ్

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు సిఐ జనార్ధన్, చిలమత్తూ రు ఎస్ఐ మునీర్ అహ్మద్, లేపాక్షి ఎస్ఐ సిబ్బందితో కలిసి మండలంలోని సమస్యాత్మక గ్రామమైన బ్రహ్మేశ్వరంపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామం లోని రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, అనుమాని తుల ఇళ్లతోపాటు పశువులపాకలు,గడ్డివాముల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని ప్రజలకు సూచించారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదన్నారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మహిళా నేరాలు, నూతన చట్టాలు, పోక్సో కేసులు, శక్తి యాప్, డయల్ 100, 112 వంటి వాటిపై మహిళలకు అవగాహన కల్పించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

బీహార్ ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి

-సిపిఐ రాష్ట్ర నాయకులు దేవరగుడి జగదీష్

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ముస్లిం మైనారిటీకి చెందిన ఆయుష్ వైద్యురాలు డాక్టర్ నుస్రత్ పర్వీన్ ముసుగును తొలగించి వారి సాంప్రదాయాలను అగౌరవపరిచిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ క్షమాపణలు చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో "సెక్యులర్ భారతదేశంలో వివిధ కట్టు బొట్లు సాంప్రదాయాలను గౌరవించాలి" అన్న అంశంపై పలు రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మైనార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి సాకే గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి జగదీష్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం పాట్నాలో వెయ్యి మందికి పైగా నియమితులైన ఆయుష్ వైద్యులకు నియామక లేఖలు పంపిణీ చేసే అధికారిక కార్యక్రమంలో పర్వీన్ ముఖానికి ఉన్న ముసుగు వైపు సైగ చేస్తూ ముసుగును కిందకి లాగడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఎవరి సాంప్రదాయాలు వారికి ఉంటాయని వాటిని గౌరవించడం మన బాధ్యతన్నారు. బాధ్యత గల స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి అలా ప్రవర్తించడం భావ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి ముస్లిమైనార్టీలకు క్షమాపణలుచెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోవిందు, ప్రభుత్వ ఖాజీలు రజాక్‌పీర్, సత్తార్‌సాబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిరోజ్‌ఖాన్, హనుమాన్ కమిటీ వలీబాషా, మైనార్టీ నాయకులు నూరునిజామీ, మాబు, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, నాయకులు ఈశ్వరయ్య, కుళ్లాయప్ప, నాయకులు జెసిబి చాంద్, ఫ్రూట్ మస్తాన్, మహబూబ్, ఉమర్‌బాషా, ఆసిఫ్, మౌలా, దౌలా, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలువ

అంగనవాడి కార్యకర్తలకు సెల్ ఫోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే

కనేకల్లు డిసెంబర్ 19 ప్రభాతవార్త

కనేకల్ అంగనవాడి కార్యకర్తలకు సాంసంగ్ మొబైల్ ఫోన్లను కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 138 అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి అంగన్వాడి కార్యకర్తలకు మరియు సెక్టార్ సూపర్వైజర్లకు రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు చేతుల మీదుగా 145 మొబైల్ ఫోన్లను శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంగన్వాడీ కేంద్రాల సేవలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. పోషణ ట్రాకర్, రియల్ టైమ్ మానిటరింగ్ వంటి కార్యక్రమాల అమలులో ఈ మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, ఈ మొబైల్ ఫోన్ల ద్వారా తల్లి-శిశు ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనేకల్ సిడిపిఓ నాగమణి సెక్టార్ సూపర్వైజర్లు ఈశ్వరమ్మ,గీత, శాంతమ్మ, తిరుపాల్ బాయి, బ్లాక్ కోఆర్డినేటర్ వెంకటరంగయ్య అంగన్వాడీ వర్కర్లు, పార్వతి రామాంజనమ్మ,శైలజ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ లక్ష్యం

-ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 58 అర్జీలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య

లేపాక్షి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్‌డేకు ఎమ్మెల్యే

కార్యక్రమానికి హాజరైన అర్జీదారులు

వ్యక్తిగత కార్యర్శులు వీరయ్య, బాలాజీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారితో పాటు తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అర్జీల రుపంగా అందజేస్తే వెంటనే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆ అర్జీలను ఎమ్మెల్యే కార్యాలయం నుండి సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, వ్యవసాయం, విద్యుత్, మండల పరిషత్, తదితర సమస్యలను ప్రజల నుండి స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం పంపిస్తామన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ సమస్యలకు గాను 46 అర్జీలు రాగా, పెన్షన్ల కోసం 8, వ్యవసాయశాఖకు రెండు, విద్యుత్ శాఖకు రెండు అర్జీలు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ, టిడిపి నాయకులు సూర్యప్రకాష్, ఎస్ఎఫ్‌సిఎస్ చైర్మన్ నరసింహులు, సిరివరం కిష్టప్ప, రామాంజినమ్మ, కొండూరు సర్పంచు సిద్ధార్థ్, గనిబిపల్లి శివశంకర్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బిల్లుకు నిరసనగా సిపిఎం ధర్నా

గుత్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సిపిఎం నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

పేదల వాక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన ఉపాధి హామీ పథకం బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే రీతిన రూపొందించిన ఈ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నిర్మల, నాయకులు మల్లేష్, రేణుక, మల్లికార్జున, అశోక్, చందు, జయమ్మ, నవీన్, వన్నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ జన్మదిన వేడుకల్లో వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ డిసెంబరు 19 ప్రభాతవార్త

ఎంపీ అంబికా జన్మదిన వేడుకలో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి అనంతపురం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ అంబిక జన్మదిన వేడుకల్లో పాల్గొని పూలమాలతో సత్కరించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరుపేదలు, ప్రజాసేవలకు సేవలందిస్తూ అహర్నిశలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అన్ని సామాజిక వర్గాల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్ధలింగప్ప, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్, విశ్రాంతి ఉద్యోగి గొల్లగోపాల్ పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి వదిన, మరదలు ఆత్మహత్యా యత్నం..!

-భూమి రిజిస్ట్రేషన్ విషయమే కారణమంటున్న కుటుంబ సభ్యులు

ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త

ఆత్మహత్యా యత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వదిన హనుమక్క

ఆత్మహత్యా యత్నం చేసి చికిత్స పొందుతున్న మరదలు లక్ష్మిదేవి

పొలానికి వెళ్లి వదిన, మరదలు పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన శుక్రవారం ఉరవకొండ మండలం పి.కౌకుంట్ల గ్రామంలో కలకలం రేపింది. సదరు మహిళల కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... అరవకూరుకు చెందిన లక్ష్మిదేవి అనే మహిళ గత 3 సంవత్సరాల క్రితం 13 లక్షల రూపాయలకు 6 ఎకరాల భూమిని కొనగోలు చేసిందని అయితే సదరు భూమిని నేటికీ భూమి యజమాని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వలేదని సమాచారం. ఈ క్రమంలో లక్ష్మిదేవి మూడు రోజుల క్రితం రిజిస్ట్రేషన్ పనిమీద తన అన్న దివంగత శ్రీనివాసులు ఇంటికి వచ్చినట్లు తెలిసింది. శుక్రవారం ఉదయం తన వదిన హనుమక్క తోపాటు పొలానికి వెళ్లిన లక్ష్మిదేవి భూమి విషయంలో తనకు జరుగుతున్న అన్యాయం విషయమై వదినతో చర్చించిందని సమాచారం. తన భర్త కూడా ఈ భూమి విషయంలోనే చనిపోయాడని హనుమక్క ఆవేదన వ్యక్తం చేయగా తీవ్ర మనస్తాపానికి గురైన వదిన, మరదలు హనుమక్క, లక్ష్మిదేవి లు తమ వెంట తెచ్చుకున్న పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నం చేశారు. విషయం తెలియగానే హనుమక్క కొడుకు ఘటనా స్థలానికి చేరుకొని 108కు సమాచారం అందించగా అంబులెన్స్ అక్కడికి చేరుకొని ఇరువురిని చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ వారికి వైద్యం అందిస్తుండగా పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు బాధితులతో వివరాలు నమోదు చేశారు.

నెరమెట్లలో మహిళ ఆత్మహత్యా యత్నం : మండల పరిధిలోని నెరమెట్ల గ్రామానికి చెందిన పద్మ అనే వివాహిత మహిళ కుటుంబ సమస్యలతో శు క్రవారం పురుగులమందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా వైద్యం అందించారు. ప్రస్తుతం ఆమెపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం.

స్వాతంత్ర పోరాటంలో...అల్లూరి అండగా షేక్ మదీనా నిలిచాడు

-అల్లూరికి అండగా పేరుతో ముద్రించిన...ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా పుస్తకావిష్కరణ -రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షిబ్లీ చేతుల మీదుగా ఆవిష్కరణ-పాల్గొన్న మైనార్టీ నాయకులు...ఉమర్‌ఖాన్, ఫిరోజ్, నబీరసూల్, అజ్మ

గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పుస్తకావిష్కరణలో పాల్గొన్న చైర్మన్

భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ అఖిల భారత షహీద్ టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకుడు ఉమర్ అధ్యక్షతన రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షిబ్లి హాజరయ్యారు. ఆయన చేతులమీద పుస్తకావిష్కరణ గావించారు. ఈకార్యక్రమంలో ఇమ్రాన్, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, మైనార్టీ నాయకులు డైరెక్టర్ నబీరసూల్, జామియా మసీదు ముతవల్లి మిలట్రీ ఫక్రోద్దిన్, మల్లాపల్లి ఫిరోజ్ అహ్మద్, నయాజ్, రఫీక్, బాబావలి, షర్ఫుద్దీన్, ఫక్రోద్దిన్, కొండాపురం నయాజ్, ఆటో ఫయాజ్‌తో పాటు ముస్లిం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని పుస్తకావిష్కరణ గావించారు. అ సందర్భంగా హాజరైన ముఖ్యఅతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ బానిస సంకెళ్లు ఛేదించడానికి పోరాడిన అల్లూరి సీతారామరాజుకు వెన్నుదన్నుగా నిలిచి అల్లూరి సీతారామరాజుకు తుపాకీ గురిపెట్టడం తుపాకీ కాల్చటం నేర్పిన గురువు షేక్‌మదీనా గురించి అల్లూరి సీతారామరాజుకు వెన్నుదన్నుగా నిలిచి స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ గురించి ఈ పుస్తకం మానవీయ సందేశాన్ని మతసామరస్య సందేశాన్ని దేశభక్తి సందేశాన్ని ఇస్తుందని ఫజులుల్లా ఖాన్ జ్ఞాపకార్థం ఫజులుల్లాబాద్‌గా ఊరి పేరును ప్రజలు పెట్టారని ఫజులుల్లా ఖాన్ సుబ్రహ

పోలీయో మహమ్మారిని అరికట్టడం మనందరి బాధ్యత
- ఎద్దులపల్లి ప్రథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్

పల్స్‌పోలియోపై అవగాహణ కల్పిస్తున్న వైద్యాధికారి సుధాకర్

అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారాన్ని చేపట్టిన దృశ్యం

పామిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పోలీయో మహమ్మారి వాప్తిని అరికట్టడం మనందరి బాధ్యత అని ఎద్దులపల్లి ప్రథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. ఈనెల 21న ఆదివారం జరుగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ టిసి ఉన్నత పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకూ విద్యార్థులతో కలిసి పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది ర్యాలీ చేపట్టి మానవహారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ చిన్నారులకు పోలియో రహిత భవిష్యత్తును అందించటమే లక్ష్యం అన్నారు. పోలియో వ్యాధిని నిర్మూలిం చటానికి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలను వేయించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు ఉదయార్క్, ఎంఈఓ జయా నాయక్, సూపర్‌వైజర్లు శ్రీరాంరెడ్డి, సుధాకర్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్ పిఎస్‌లు, హెల్త్ అసిస్టెంట్స్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గంగాధర్ రెడ్డి

చిర్రపు గంగాధర్ రెడ్డి

నంబులపూలకుంట,
డిసెంబర్ 19 ప్రభాతవార్త

వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎంపిక గురువారం విజయవాడలో రాష్ట్ర అధ్యక్షుడు జాలిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జంషీద్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో అనంతపురం జిల్లా నుండి కదిరికి చెందిన ఉపాధ్యాయుడు చిర్రపు గంగాధర్ రెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షు డుగా ఎంపిక చేశారు. వీరు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా ఉపాధ్యా యుల సమస్యలపై స్పందిస్తూ, సంఘానికి చేసిన సేవలను గుర్తించి ఎన్నుకు న్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా సమస్యలపై స్పం దిస్తూ, ఉపాధ్యాయుల సమ స్యలపై పోరాడతామని తెలిపారు. ఉపాధ్యా యులకు బోధనేతర కార్యక్ర మాలను అప్పగించరాదని, టెట్ విషయంలో ప్రభుత్వం స్పందించి, టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఐఆర్, ఇవ్వాలని, పీఆర్‌సి కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన ఎంపికకు సహకరించిన ఎంఎల్‌సి కల్పలతారెడ్డికి, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. వీరి ఎంపికపై ఎన్‌పీ కుంట వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు నాయక్, శివయ్య, వెంకటరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, పూర్ణానంద రెడ్డి, ఆనంద్‌నాయక్, ఆనందరెడ్డి, యలగలవంక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రఘురామ్, శ్రీనివాసులు, సత్యనారాయణరెడ్డి, వెంకటరామిరెడ్డి, శంకర్‌నారాయణరెడ్డి, సూరిబాబు, చిత్తప్ప, వనజ, రజని, వెంకటేష్ నాయక్ తదితరులు అభినందించారు.

రాచనపల్లి నూతన కార్యదర్శి సర్దార్ వలిని కలిసిన టిడిపి నాయకులు.

సర్దార్ వలికి శాలువా కప్పి సన్మానం చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 19 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ ఇన్చార్జి కార్యదర్శిగా కురుకుంట గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న గ్రేడ్ 2 కార్యదర్శి సర్దార్ వలిని, డిపిఓ, ఎంపీడీవో నియమించడంతో వారి ఆదేశాల మేరకు రాచానపల్లి పంచాయతీ ఇంచార్జి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సర్దార్ వలిని స్థానిక టిడిపి నాయకులు శుక్రవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చా ము అందజేసి, శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు అల్లి పీరా, ఆంజనేయులు, ఈశ్వర య్య, స్టోర్ డీలర్లు కుల్లాయి బాబు, ఆదినారాయణ, టిడిపి నాయకులు రామాంజనేయులు, బసి, రాజేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

కురుకుంటలో బాల్య వివాహాలపై అవగాహన సరస్సు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 19 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామ పంచాయతీ లో ని వైయస్సార్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉమా శంకరమ్మ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సిడిపిఓ గారు బాల్య వివాహాలు జరగడం వలన తల్లికి బిడ్డకు కలిగే అనర్థాల గురించి మరియు పౌష్టికాహార లోపం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియ జేయడం జరిగింది అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎత్తులు బరువులు చూసి తక్కువ బరువున్న బాబు ఇంటికి గృహ సందర్శన వెళ్లి బాబు తల్లిదండ్రులకు ఎన్ ఆర్ సి లో చేర్పించడం వలన బాబు ఆరోగ్యంగా ఉండి బరువు పెరుగుతాడని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి అంగన్వాడి టీచర్ శిరీష హెల్పర్ జ్యోతి మరియు తల్లులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేస్తున్న కేశవ రెడ్డి

గార్లదిన్నె, డిసెంబర్ 19,ప్రభాత వార్త: అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం, గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన చిన్న నల్లప్పకు రూ.15,000/ సీఎం రిలీఫ్ ఫండ్ (దిలీళినీ) చెక్కును ఉమ్మడి అనం తపురం జిల్లా తిదీదిది బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆయన భరోసా కల్పిస్తూ ప్రభుత్వం నుంచి అందే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేంద్రతో పాటు ఇతర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

ఓబులాపురంలో స్వామిత్వ గ్రామసభ

9(2) ఫారమ్‌ల పంపిణీ.. ఓబులాపురంలో స్వామిత్వ గ్రామసభ

గార్లదిన్నె, డిసెంబర్ 19,ప్రభాత వార్త: శుక్రవారం గార్లదిన్నె మండలం ఓబులాపురం గ్రామంలో స్వామిత్వ గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో సర్వే పూర్తి అయిన లబ్ధిదారులకు 9(2) ఫారమ్‌లను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన గార్లదిన్నె మండల పరిషత్ అభి వృద్ధి అధికారి గోపాల్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, 9(2) ఫారమ్‌కు సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే ఫారం-19 ప్రకారం అభ్యర్థ నలు సమర్పించాలని సూచించారు. వచ్చిన సమస్యలను ఏడు రోజుల్లోగా పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి ఖాదరవలి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

ఉపాధి హామీ బిల్లుకు వ్యతిరేకంగ సిపిఎం నిరసన

ఉపాధి హామీ బిల్లుకు వ్యతిరేకంగ సిపిఎం నిరసన

బుక్కరాయసముద్రం డిశంబర్ 19 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్ట స్ఫూర్తిని దెబ్బతీస్తూ చేస్తున్న మార్పులకు వ్యతిరేకిస్తూ శుక్రవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిధిలోని గాంధీనగర్ లో మహాత్మగాంధీ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లడుతూ ఉపాధి హక్కుగా ఎత్తేసి ప్రభుత్వ దయాదాక్షిణ్యాల పై ఆధారపడేలా పథకంగా మార్చేశారు.ఎక్కడన్నా పని ఉంటే ఉపాధి పథకం వర్తిస్తుంది, లేకుంటే లేదు ఉపాధిహామీ చట్టం అమలుకు ఇప్పటిదాక కేంద్ర ప్రభుత్వం 90%,రాష్ట్రం 10% ఖర్చు చేస్తున్నాయి.దాన్ని మార్పుచేస్తూ కేంద్రం 60% మాత్రమే కేటాయిస్తుంది.మిగిలినది రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి.ఇది నష్టదాయకం మన రాష్ట్రంలో 7వేల కోట్ల రైపాయల ఖర్చులో రాష్ట్రం రూ, 2,800 కోట్లు భరించాల్సి వస్తుంది.దీనివల్ల ఉపాధిహామీ పథకానికి కేం ద్రం నిధుల్లో కోత విదిస్తుంది.ఇతర ఏపనులు లేనప్పుడు ఏడాదిలో 100 రోజుల పని ఎప్పుడైనా పొందే పనిహక్కు 2005 చట్టంలో ఉందన్నారు. ఇప్పుడు దాన్ని మార్చిప్రభుత్వం నోటిపై చేసిన ప్రాంతాల్లో100 రోజులు పనిచే యడా నికి వీలు లేదని చట్టాన్ని మార్చా రు.100 నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వలు చెబుతున్నా దీనికి తగ్గ నిధులు పెంచడానికి గ్యారెంటీ లేదన్నారు. ఈ పథకానికి పేరు మార్చి జిరాంజీ అనే పేరు వచ్చేలా మతం రంగు పులిమే ప్రయత్నం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపి ఎం మండల నాయకులు నాగేం ద్ర, రాముడు, సుంకయ్య,వెం కటేష్, రాము ,శ్రీకాంత్,శ్రీరాములు, అంజి,రాజు,అశోక్, రాజు, మణి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి బోయ మసూద్ మృతి
- బోయ మసూద్ మృతి బాధాకరం
- మృతుని కుటుంబానికి టిడిపి నేత జింకల సంజీవ రూ.5 వేల ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న జింకల సంజీవకుమార్

పామిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక నారాయణస్వామి వీధికి చెందిన బోయ లింగన్న కుమారుడు బోయ మసూద్ (48) ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఎద్దులపల్లిరోడ్డులోని డాక్టర్ రామిరెడ్డి గృహం వెనుక చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి. బోయ మసూద్ వేకువజామున కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు పెద్దకాలువలో పడిపోయాడని అక్కడి సమీపంలోని పలువురు గుర్తించి బయటకు తీసేలోపు అప్పటికే మృతి చెందటం జరిగిందన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రభుత్వా సుపత్రిలో బోయ మసూద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పిం చారు. గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్ మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి గుమ్మనూరు కుటుంబంతో పాటు పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టిడిపి 8వ వార్డు ఇన్‌చార్జ్ వెంక టేష్‌చౌదరీ, నాయకులు సోమశేఖర్, కరూరు శివశంకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కుల విద్యార్థి సంఘాల ముసుగులో దందాలు నిర్వహిస్తున్నారు
- డిఇఓ ప్రసాద్ బాబుకి వినతించిన అనంతపురం జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం నేతలు

డిఇఓ ప్రసాద్ బాబుకి వినతిస్తున్న జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నిరుద్యోగులమైన మేము మరి కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి చూపుతూ ఎన్నో ప్రయాసలకోర్చి పాఠశాలలు నడుపుతూ ఉన్నాము. కానీ ప్రతి సంవత్సరము కొన్ని కొంత మంది అరాచక వాదులు విద్యార్థి సంఘాల ముసుగులో ప్రైవేటు పాఠశాలల్లోకి ప్రవేశించి మేము చేస్తున్న కార్యక్రమాలకు చందాలు ఇవ్వమని ఇవ్వకుంటే మీ పాఠశాలలపైన పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు వీటిపైన గతంలోనే జిల్లా ఎస్‌పికి వినతి పత్రం అందజేయగా వారు తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. కానీ ఈ మధ్యలో వారి యొక్క దందాలు మళ్లీ మొదలుపెట్టారు. ఇటీవలే ప్రభుత్వం ఏ విద్యార్థి సంఘ నాయకులు కానీ ఎలాంటి ఇతర వ్యక్తులు కానీ పాఠశాలల్లోకి ప్రవేశించరాదని ఉత్తర్వులు జారీ చేసింది అ యినా కూడా దానిని ఉల్లంఘిస్తూ దౌర్జన్యంగా పాఠశాలల ఆవరణలో ప్రవేశించి ఫోటోలు తీస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు కావున ఇలాంటి విద్యార్థి సంఘాలు ఇచ్చినటు వంటి ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోకుండా మాకు తగు న్యాయం చేయాలని కోరుతున్నా ము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు గంగాధర్, జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, గౌరవ సలహాదారులు రామాంజనేయులు, నగర అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి విజయ్ కు మార్, గౌరవ సభ్యులు శ్రీవత్సవ, నరేంద్ర కుమార్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ సేవను సద్వినియోగం చేసుకోండి : డాక్టర్ యల్లా రమేష్ బాబు

బళ్లారి డిసెంబర్ 19 ప్రభాతవార్త: ప్రధానమంత్రి జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో డయాలసిస్ సేవ అందుబాటులో ఉందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ యల్లా రమేష్ బాబు అన్నారు.శుక్రవారం బళ్ళారి జిల్లా ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన రోగులకు సరైన సమయంలో డయాలసిస్ సేవలను అందించడం ముఖ్యమని ఆయన అన్నారు. బళ్లారి వైద్య కళాశాల మరియు పరిశోధనా సంస్థ (తీలీదిళిది)లో 100 మంది, జిల్లా ఆసుపత్రిలో 50 మంది, సిరుగుప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో 7 మంది, సండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 6 మందితో సహా మొత్తం 163 మంది రోగులు ఉచిత డయాలసిస్ సేవలను పొందుతున్నారని జిల్లా సర్జన్ డాక్టర్ ఎన్.బసరెడ్డి తెలిపారు.

వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహణ..

గ్రామ కమిటీని ఏకగ్రీవ వేసుకున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి నారాయణపురం గ్రామంలో వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి.వైస్ జగన్ మోహన్ రెడ్డిఆదేశాలు మేరకు ఉరవకొండనియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పిఎసిమెంబెర్, వై.విశ్వేశ్వరరెడ్డి సూచనల మేరకు ఎంపీపీ యం.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డిరామచంద్రారెడ్డి మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర, జోనల్ ఇంచార్జి కమ్మూరు రంగారెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తోపుదుర్తి రామాంజినేయులు, ముద్దలాపురం. సర్పంచ్ ధనుంజయ, మాజీ సర్పంచ్ సుబ్బుర శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. వైయస్సార్ పార్టీ బలోపేతం కోసం భవిష్యత్తులో పార్టీ విధి విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాల్ని తెలియజేశారు. పార్టీకి అండగా ఉండి కష్టపడే కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం నాయకుల సమక్షంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా సురేరె ఉర్దు మహోత్సవం

అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి, బిజెపి నాయకులు

కదిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఏపి ఉర్దు అకాడమి ఏర్పాటు చేసి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలో సురేర ఉర్ధు మహోత్సవాన్ని టిడిపి, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కెఎస్.బావుద్దీన్, స్వచ్ఛాంధ్ర కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, బిజెపి దళిత మోర్చ రాష్ట్ర ప్రధానక ఆర్యదర్శి తలుపుల గంగాధర్‌తోపాటు నాయకుల ఆంధ్రప్రదేశ్ ఉర్దు అకాడమి ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమర వీరులు బిస్మిల్లా అక్సా ఖుల్లాఖాన్, బిస్మిల్లా రాంప్రసాద్ వర్ధంతి సందర్భంగా అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉర్ధూ అకాడమి లైబ్రేరీ నిర్వాహకులు హఫీజ్, షామీర్ బాషా, అశ్వద్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్ ఇస్మాయిల్, బండారు మురళీ, మహబూబ్‌బాషా, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బండారు కదిరప్పకు కూడేరు ఎమ్మార్పిఎస్ నాయకుల పరామర్శ..

పరామర్శించిన వారిలో కూడేరు ఎమ్మార్పీఎస్ నాయకులు.

కూడేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులైన బండారు కదిరప్ప తండ్రి రంగప్ప ఇటీవల మరణించడంతో ఆయనను పరామర్శించడానికి ఆత్మకూరు మండలం పి కొత్తపల్లి గ్రామానికి రాష్ట్ర అధ్యక్షులు వైకే విశ్వనాథ్ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ వెళ్లడం జరిగింది. వారితో పాటు కూడేరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కరుట్లపల్లి విజయ్, ఉపాధ్యక్షులు కమ్మూరు రాము పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు బండారు కదిరప్పను పరామర్శించారు.

అనంతపురంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

అనంతపురం, డిసెంబర్ 19, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నగరంలోని అరవిందనగర్ లో ఉన్న సియస్ఐ హోళి ట్రినిటీ చర్చిలో శుక్రవారం రాత్రి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు (తేనేటి విందు మరియు క్రిస్మస్ వేడుకలు) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, తదితరులు పాల్గొన్నారు.

ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణను కలిసిన శిరిశాల రాంబాబు

మందకృష్ణ మాదిగను కలిసిన శిరిశాల రాంబాబు

అనంతపురం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

పద్మశ్రీ మందకృష్ణ మాదిగని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకుడు, తెలుగుదేశం పార్టీ అనంత నగర తెలుగు యువత అధ్యక్షుడు శిరిశాల రాంబాబు శుక్రవారం హైదరాబాద్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను అయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించి న బేడ బుడగ జంగాల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఏ కాస్ట్ లేక మా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుందని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేసే చేశారు మందకృష్ణ మాదిగ దానికి స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రాల్లో ఈ బేడ బుడగ జంగాల సమస్య నాకు పెద్దది దీన్ని త్వరగా కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లి చేయాలన్న తపనతోనే ఉన్నాను పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి తాటికొండ కొండయ్య శిరిశాల మల్లికా తదితరులు పాల్గొన్నారు.

ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలు

ఫ్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 19 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా వైస్ఆర్సిపి క్రిస్టియన్ మైనార్టీ వారి ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు అనంతపురం అర్బన్ రుద్రంపేట పంచాయతీలో ఘనంగా నిర్వ హించారు ఈ మంచి కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ, డిప్యూటీ మేయర్ వాసంతి, రుద్రంపేట పంచాయతీ వైస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ, వైస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎం ఎస్ ఎస్ అధ్యక్షులు సాదిక్ వలి, వెంకట్రాముడు, షాషావలి,అక్కమ్మ, జయమ్మ, నాగమణి, షేక్ బార్ ఆరిఫా, సిమ్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన కురవ సంఘం నాయకులు

ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కురుబ సంఘం నాయకులు.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 19 ప్రభాతవార్త:

అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయన నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టి నరోజు సందర్భంగా ఆయన పుట్టినరోజు సందర్భంగా అనంతపురం జిల్లా కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, అనంత రూరల్ మండలం అధ్యక్షులు బండి ఈశ్వరయ్య, కురవ సంఘం నాయ కులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి ఆయనకు పూలమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురవ సంఘం నాయకులు రామాంజనేయులు అధిక సంఖ్యలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు

డిప్యూటీ తాసిల్దార్ ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు

ముదిగుబ్బ. డిసెంబర్ 19 ప్రభాతవార్త .

మండల డిప్యూటీ తాసిల్దార్ మునిస్వామిని వడ్డెర్ల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డెర కులస్తుల సంక్షేమం వారి జీవనోపాధి సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా తాసిల్దార్ తో చర్చించారు. మండల పరిధిలో నివసిస్తున్న వడ్డెర కులస్తులు అనేక సంవత్స రాలుగా ఎదుర్కొంటున్న సమస్య లను నాయకులు డిప్యూటీ ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా నివాస స్థలాల కొరత పక్కా ఎల్ల మంజూరు రేషన్ కార్డులు ఆధార్ రేషన్ అందాణంలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలు పెన్షన్ల మంజూరులో చేపము వంటి అంశాలను వివరించారు. అలాగే ఉపాధి హామీ పనుల్లో సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వృత్తి ఆధారిత జీవనానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో వడ్డెర్ల సంఘం నాయకులు కేతన వెంకటపతి ప్రభాకర్ నాగేంద్ర గురుమూర్తి రామాంజి పాల్గొన్నారు

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలి - ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

ర్యాలీని ప్రారంభిస్తున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

బైకుర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఏ

04ATP19_04ATP19.qxd 19-12-2025 PM 11:04 Page 1

రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రులను కలిసిన పరిటాల సునీత

- మంత్రులు ఆనం, నిమ్మల, అనగానితో పాటు పలు శాఖలకు విజ్ఞప్తులు - పంపనూరు, పండమేరు ఆలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలన్న సునీత - పేరూరు ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు పరిహారం కోసం విజ్ఞప్తి

వివిధ శాఖల మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వినతులు సమర్పిస్తున్న గ్రామస్తులు, అధికారులు, ఆలయాల కమిటీ సభ్యులు

రాప్తాడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు రాష్ట్ర మంత్రులను కలిశారు. అమరావతిలోని మంత్రులు, అధికారు ల కార్యాలయాలకు వెళ్లి పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. ముందుగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని గ్రామస్థులు, అధికారులు, ఆలయాల కమిటీ సభ్యులతో పాటు వెళ్లి అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రాలు అందజేశారు. ఆత్మకూరు మండలం పంపనూరు దేవస్థానం రాజుల కాలంలో నిర్మించబడిందని.. గతంలో కొన్ని సందర్భాల్లో ఆలయ అభివృద్ధి జరిగినప్పటికీ, అవి వాస్తు శాస్త్రం, వైదిక స్మార్త ఆగమ సంప్రదాయం ప్రకారం జరగలేదన్నారు. ఆలయానికి సర్వే నెం.488లో 392 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, ప్రతి ఆదివారం, శుభదినాలలో వచ్చే భారీ భక్తుల రద్దీకి ప్రస్తుత నిర్మాణాలు సరిపోవడం లేదన్నారు. అందువలన ప్రతిపాదిత ఆలయ పునర్నిర్మాణానికి సీజీఎఫ్ నిధులు పొందటానికి, అభివృద్ధి పనులకు సుమారు 12 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. రాప్తాడు మండ లం పండమేటి వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి సుమారు 3 కోట్ల నుంచి 6 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. శ్రీదేవి, భూదేవి దేవాలయాలు నిర్మాణం, ఫ్లోరింగ్, మండపం నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు నియోజకవర్గంలోని 6 మండలాలలో భజన మందిరాల నిర్మాణం చేయాలని గ్రామస్థులు కోరుతున్నట్టు మంత్రి దృష్టికి తీసుకెళ్లా రు. దీనిపై మంత్రి ఆనం సానుకూలంగా స్పందించారు. సాధ్యాసా ధ్యాలను పరిశీలించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్య మంత్రి కార్యదర్శి రాజమోళిని కూడా కలిశారు. పేరూరు ప్రాజెక్టు కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే భూములిచ్చి రైతులు చాలా ఏళ్లుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రైతులు ఎంతో మంచి మనసుతో ప్రాజెక్టు కోసం భూము లిచ్చారని.. వారికి పరిహారం ఇవ్వడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు పరి హారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జల వనరుల శాఖ మంత్రి కార్యాలయ సిబ్బందిని కలిసి పేరూరు ప్రాజెక్ట్ మరమ్మతులు, కాలువ, ప్రాజెక్ట్ పనులను చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. మరోవైపు మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కలసి పలు అంశాలపై వినతి పత్రం ఇచ్చారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. తహసీల్దార్ కార్యాల యాలు నిర్మాణం చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉందన్నారు. దీని వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతోందన్నారు. నూతన కార్యాలయాల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని కోరారు. దీనిపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందించారు. కార్యాలయాల్ని త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ అధికారుల పని తీరుపై కూడా ఫిర్యాదు చేశారు. సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు విఫలమవుతున్నారని దీనిపై దృష్టి సారించాల్సిందిగా కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ.ఎస్.డి. వెంకటకృష్ణను కూడా ఎమ్మెల్యే సునీత కలిశారు. ఏ.నారాయ ణపురం పంచాయతీ నుంచి పాపంపేటను ప్రత్యేక పంచాయతీగా విభజించాలని కోరారు. ఈ విషయాన్ని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని ఓ.ఎస్.డి. తెలి పారు. అనం తరం ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కులు మరియు ఎల్ఓసిలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

ప్రజల సమస్యలపై వైసీపీకి చిత్తశుద్ధి లేదు

మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలు పరిష్కారం చూపడంలో వైఎస్సార్సీపీ నాయకులకు చిత్తశుద్ధి లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలొ ఆమె మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వైసీపీ చైర్మెన్ వచ్చారనీ, సంతకం చేసి వెళ్లారనీ, పాలకవర్గ సభ్యులు సమావేశం నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోవడం చాలా బాధాకరమని ఆమె తెలిపారు. అభివృద్ధి చేయాలని ఆలోచనతో పార్టీలకతీతంగా ముందుకు పోతున్నామని, అక్కడ అసెంబ్లీకి రారు, ఇక్కడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరుకారన్నారు. మనకు ప్రజలు ఓట్లు వేసింది జీతాలు తీసుకోవడానికి కాదని ప్రజల సమస్యల తీర్చడానికి ఎన్నుకున్నారన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎన్నడూ లేనంతగా రెండు మసాల్లోనే 15 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తిలో కనీవిని ఎరగని రీతిలో జయంతి వేడు కలు రాష్ట్ర ప్రభుత్వం,సత్యసాయి ట్రస్ట్ ,ప్రజల సహకారంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకున్నామన్నారు. స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా మరుగుదొడ్లు నిరాణానికి రూ.60 లక్షల నిధులు త్వరలో మంజూరు కానునట్లు ఎమ్మె ల్యే తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో 26 కోట్లతో సీసీ రోడ్ల నిర్మా ణాన్ని, రూ.6 కోట్లతో మినీ గోకులం షెడ్లు నిర్మాణ పనులు చేపట్టామని, ఇవే కాకుండా నియోజకవర్గంలో 450 కోట్లతో హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమంతో పాటు దాదాపు 30 కోట్లతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు జవాబుదారిగా మాత్ర మే పనిచేస్తామని, అభివృద్ధిలో రాజీ పడబోవునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ క్రాంతికుమార్, టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదుల వెల్లువ

- ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే - పాల్గొన్న పలు శాఖల అధికారులు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. శుక్రవారం పట్టణంలోని 9వ సచివాలయంలో 8,9వార్డు ప్రజలతో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఫిర్యాదులను స్వీకరించారు. ఇం టి స్థలాలు, పక్కా గృహాలు, నూతన పెన్షన్లు, విద్యుత్, పాత గుంతకల్లులోని నూతన గ్రంథాలయ భవనం ఏర్పాటు తదితర సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకుంటూ ఎక్కువగా ఏయే సమస్యలు వస్తున్నాయో వాటిని అక్కడే అధికారులతో మాట్లాడారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇదిలా ఉండగా పీజీఆర్ఎస్‌కు దాదాపు 119 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, డాక్టర్ సెల్ అధ్యక్షు రాలు పత్తి హిమబిందు, మండల కన్వీనర్ రామన్నచౌదరి, పట్టణ అధ్యక్షుడు గుణ శేఖర్, నాయకులు తలారి మస్తానప్ప, కేశప్ప, హను మంతు, కౌన్సిలర్లు వై.సు ధాక ర్, ఉడుదాల ప్రభాకర్, రవి, కూటమి నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం చేయడం తగదు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ డిసెంబరు19 ప్రభాతవార్త

బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డికి ఎమ్మెల్యే కాలవ హితవు మిత్ర ధర్మాన్ని అనుసరించి ఎంతో సంయమనం పాటిస్తున్న తనపై దుష్ప్రచారం చేయడం తగదని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హితవు పలికారు. డి హీరేహాల్ మండల కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2024 లో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2019 నుండి 24 మధ్య రాయదుర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన కాపు రామచంద్రారెడ్డి 2024 ఎన్నికల సమయంలో బిజెపి పార్టీలో చేరారన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో ఏనాడు కూడా తాను వ్యక్తిగతంగా అతనిపై ఎలాంటి ఆరోపణలు చేయలేదని స్పష్టం చేశారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఆయన ద్వారా అప్పట్లో సమస్యలు ఎదుర్కొన్న వారిలో ఎవరైనా సోషల్ మీడియాలో అతనిపై ఆరోపణలు చేసి ఉండవచ్చని తెలియజేశారు. అయితే ఈ ఏడాది న్నర కాలంలో తాను మాత్రం ఎప్పుడు ఎలాంటి ఆరోపణలు, విమర్శలు చేయలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తున్న నేపథ్యంలో మూడు పార్టీల నాయకులు సంయమనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు, కార్యకర్తలకు తాను ఎప్పుడు దిశా నిర్దేశం చేస్తూ ఉంటా నన్నారు. ఐతే... రాయదుర్గంలో ఏదో జరిగిపోతుందని రామచంద్రారెడ్డి నాలుగైదు సార్లు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేస్తూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసరంగా మరోసారి తన జోలికి వస్తే మాత్రం తాను కూడా సీరియస్ కాక తప్పదని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధిష్టానం కూడా బహుశా అతని ప్రవర్తన, వ్యాఖ్యలపై దృష్టి పెట్టి ఉండవచ్చని భావిస్తున్నానన్నారు. అయితే ఇప్పటి వరకు ఎప్పుడు, ఎవరితో నూ ఈ అంశాన్ని చర్చించలేదన్నా రు. మరోసారి తనపై తప్పుడు ఆరోపణలు పునరా వృతమయితే రియా క్షన్ కూడా అంతే తీవ్రంగా ఉంటుందన్నారు. తెలు గుదేశం పార్టీ అధినేత ఆదేశాల మేరకు రాయ దుర్గం వచ్చి ఇక్కడ పోటీ చేశాన న్నారు. తనపై విశ్వాసంతో స్థానిక ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించా రన్నారు. స్థానిక పరిస్థితులు, ప్రజల అవసరాలు, ఆకాంక్షలు ఆకలింపు చేసుకుని ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. 2014 19 మధ్య తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఓ ప్రణాళిక రూపొందించుకున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేమకల్లు పర్యటన సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే దిశగా ప్రయత్నిస్తున్నానన్నారు. అభివృద్ధిని ఒక స్థాయికి తీసుకొచ్చాక ఇతర అంశాలపై దృష్టి సాధించవచ్చని తనకు తాను స్వీయ ఆంక్షలు, పరిమితి విధించుకున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంత భావితరాలు మరో వందేళ్ల వరకు తన పేరును శాశ్వతంగా గుర్తించుకోవాలన్న తపనతో నిరంతరం శ్రమిస్తున్నానని పేర్కొన్నారు. అందువల్లే ఇతర విషయాల్లో కానీ జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో కానీ జోక్యం చేసుకోవడం లేదన్నారు. అంతే మినహా, చేవచచ్చి, శక్తిలేక కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యు. హనుమంత రెడ్డి, ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం - హైకోర్టు జడ్జి హరిహరనాథశర్మ

హైకోర్టు జడ్జిని సత్కరిస్తున్న దృశ్యం

ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న జడ్జి

లేపాక్షి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

లేపాక్షి శిల్పకళ మహా అద్భుతమని హైకోర్టు జడ్జి హరిహర నాథశర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన లేపాక్షి వీర భద్ర ఆల యాన్ని సందర్శించారు. ఆలయ ఈఓ నరసింహమూర్తి ఆధ్వ ర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్ కుమా ర్‌లు పూర్ణ కుంభంతో జడ్జికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లోని అంతరిక్ష స్తంభం, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణ మండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైలవర్ణ చిత్రాల చరిత్రను తెలుసు కున్నారు. అనంతరం దుర్గాదేవి వీరభద్రస్వా ములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో జడ్జిని ఈఓ నరసింహమూర్తి, తహశీ ల్దార్ సౌజన్యలక్ష్మి, రూరల్ సిఐ జనార్ధన్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్దూ భాష అభివృద్ధికి కృషి చేస్తా

- గోరంట్లలో ఉర్దూ గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తా - గోరంట్లలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ సిబ్లి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉర్దూ భాష పురోగతి కోసం తనవంతుగా కృషి చేస్తానని ఉర్దూ అకాడమీ స్టేట్ చైర్మన్ ఫారుక్ సిబ్లి పేర్కొన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం రాత్రి గోరంట్లకు విచ్చేశారు. జమియత్ ఉలమా ఏ హింద్ గోరంట్ల ఆధ్వర్యంలో గోరంట్లలోని జామియామసీదులో ఉర్దూ ప్రాముఖ్యత గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ ఫారూఖ్ సిబ్లి మాట్లాడు తూ ఉర్దూ భాష యొక్క పురోగతికి తోడ్పాటు అందిస్తానని, గోరంట్లలో ఉర్దూ గ్రంథాలయం ఏర్పాటుకు కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్లు జనాబ్ షేక్‌అక్రమ్, జనాబ్ జాకీర్ అహ్మద్‌బేపారి, తెలంగాణ జమియత్ ఉలమా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీర్ ఖలీఖ్ అహ్మద్ సాబీర్, ఆంధ్రప్రదేశ్ జమియత్ ఉలమా రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా హుస్సేన్ అహ్మద్ మజాహిరి, శ్రీసత్యసాయి జిల్లా జమియత్ ఉలమా అధ్యక్షులు మౌలానా ముఖ్తార్‌సాబ్, మౌలానా షఫీఖ్ అహ్మద్, గోరంట్ల జమియత్ ఉలమా అధ్యక్షులు మౌలానా షఫీవుల్లాసాబ్, సంస్థ కమిటీ సభ్యులు, గోరంట్ల మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గవిమఠం స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు

-పురాతన ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ ఎ.చంద్రశేఖర్ ఆజాద్ -గవిమఠం సందర్శన, చేపట్టాల్సి అభివృద్ధి పనులపై సూచనలు -రైతు బజార్‌కు కేటాయించనున్న 4.3 ఎకరాల భూమి పరిశీలన

అధికారులకు సూచనలు చేస్తున్న దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ ఎ.చంద్రశేఖర్ ఆజాద్

పెన్నహోబిళం లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఆర్జేసీ

ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త

గవిమఠం స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతోందని దేవాదాయ ధర్మాదాయశాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ (కర్నూల్) ఎ.చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన ఉరవకొండలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానాన్ని సందర్శించి అక్కడ చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేఖరులతో ఆర్జేసీ ఎ.చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ గవిమఠంకు చెందిన 4.3 ఎకరాల భూమిని రైతు బజార్ ఏర్పాటు కోసం లీజుకు ఇచ్చే విషయమై కమీషనర్ ఆదేశాల మేరకు భూమిని సందర్శించడం జరిగిందన్నారు. భూమికి సబ్ రిజిస్ట్రార్ నిర్ణయించిన విలువ ఆధారంగా వార్షిక బాడుగను నిర్ణయించడం జరుగుతుం దన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా గవిమఠంలోని గవిసిద్దేశ్వరస్వా మి ఆలయం ఫ్లోరింగ్‌ను రెండు అడగులు కిందకు తగ్గించాలని సూచించా మన్నారు. గవిమఠానికి అనుబంధ టుంకూరు మఠంకు చెందిన షాపుల బకాయి పడ్డ కోట్ల రూపాయల బాడుగల వసూళ్ళ విషయం గూర్చి విలేఖ రులు అడగ్గా అక్కడ 32 షాపులు ఉన్నాయని షాపుల నిర్వాహకులకు సెక్షన్ 83 కింద నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. కర్నాటక రాష్ట్రం రాయచూ రులోని భూముల లీజుదారులకు కూడా నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. ఎడిసన్ పాఠశాల ఆవరణంలోని విలువైన వృక్షాలను సబ్ లీజుదారు కొట్టించి కలప విక్రయించుకొంటున్నాడని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని విలేఖరులు ఆర్జేసీ దృష్టికి తీసుకురాగా తగిన చర్యలు తీసుకొని వెంటనే భవనాన్ని సీజ్ చేసి లీజుదారు బకాయిపడ్డ 9.5 లక్షల రూపాయలు వసూళుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్, గవిమఠం సహాయ కమీషనర్ రాణి, ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, దేవాలయశాఖ నిర్మాణాల విభాగం ఏఈ హరిత, మఠం ఏజెంటు రాజన్నగౌడ్ సిబ్బంది ఉన్నారు.

పెన్నహోబిళం లక్ష్మినరసిం హస్వామి ఆలయం సందర్శించిన ఆర్జేసీ : మండల పరిధిలోని ప్రసిద్ధ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖ రీజినల్ జాయి ంట్ కమీషనర్ ఎ.చంద్రశేఖర్ ఆజాద్ సందర్శించారు. ఆలయంలో జరుగు తున్న స్కాండ్ వాషింగ్ పనులను పరిశీ లించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్జేజీ పి.చంద్రశేఖర్ ఆజాద్ విలేఖరులతో మాట్లా డుతూ పురాతన ప్రాశస్త్యంగల ఆలయాల నిర్మాణాలకు రంగులు వేయడ ంవల్ల క్షేత్ర విశిష్టతకు భంగం కలుగు తుండటంతో ప్రభుత్వ ఆదేశాల మేర కు స్కాండ్ వాషింగ్ చేయిస్తున్నామన్నారు. లక్ష్మినరసింహస్వామి నూతన రథం తయారీ ఎప్పటికి పూర్తి అవుతుందని 2 సంవత్సరాల నుండి కొనసా గుతూ ఉందని విలేఖరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. ఆలయానికి ఇంచార్జ్ కార్యనిర్వహణ అధి కారులు ఉండటం, స్థానికంగా కొన్ని ఇబ్బందుల కారణంగా రథం తయా రీ ఆగిపోయిందన్నారు. నిబంధనల మేరకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించామని అయితే రథం తయారీకు నాణ్యత కల్గిన మెటీరియల్ వినియోగించ పోవడంతో పనులును నిలిపివేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆలయానికి రెగ్యూలర్ కార్యనిర్వహణ అధికారిని నియమించి రథం తయారీకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ మారుతి తదితరులు ఉన్నారు.

శాంతక్లాజ్ వేషధారణ చిన్నారులతో వైసిపి నేతలు

- ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక క్రిస్మస్ వేడుకలు - ప్రీ క్రిస్మస్ వేడుకల్లో వైసిపి నేతలు

: కేక్ కట్ చేస్తున్న వైఎస్.థామస్‌రెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రేమ శాంతి ఐక్యతకు ప్రతీక క్రిస్మస్ వేడుకలని పలువురు వైసిపి నేతలు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ప్రీ సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ థామస్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగరమేయర్ మహ్మద్‌వసీం, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక క్రిస్మస్ గేయాలను ఆలపించి కేక్ కటింగ్ నిర్వహించి క్రిస్మస్ ప్రాశస్తంను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యేసు క్రీస్తు సూచించిన శాంతి, కరుణ, దయ నిస్వార్థ సేవ అన్ని వర్గాలు ఆచరించాల్సిన మార్గాలు అన్నారు. తారతమ్యాలు లేకుండా అందరినీ ఆదరించమని యేసుక్రీస్తుచెప్పిన మాటలను ఆచరణలో పాటించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైసిపి పాలనలోఅన్ని మతాలు, కులాలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. పాస్టర్లను గుర్తించి గౌరవించి వారికి గౌరవ వేతనం అందించిన ఘనత వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డికి దక్కిందన్నారు. ప్రతి ఒక్కరు క్రీస్తు బోదించిన మార్గంలో నడవాలని సూచించారు. కుల, మతాలకు అతీతంగా అందరి జీవితాల్లో క్రిస్మస్ సుఖసంతోషాలను నింపాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వైపి బాబు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీలు జాన్ విజయ్‌కుమార్, థామస్ రాజ్ కుమార్, అర్బన్ అధ్యక్షులు సతీష్, ప్రభాకర్, రాజ్ కుమార్, పురుషోత్తం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసిపి నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, ఓబిరెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పోరేటర్లు సంపంగి రామాంజి నేయులు, జయలలిత, అనిల్‌కుమార్‌రెడ్డి, వైసిపి నేతలు జావెద్, సుఖేష్, గోగుళపుల్ల య్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను సమీక్షిస్తాం... పరిష్కరిస్తాం

ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రజా దర్బార్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదుచేసి సంబంధిత అధికారికి పంపి ఫిర్యాదులు పరిశీలించి పరిష్కరించేలా అధికారులను ఆదేశించడం జరుగుతుందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అర్జీదారులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం డి హీరేహాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్ర మంలో కాలవ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదా రులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమం త్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అందిన ఫిర్యా దుల్లో ఎన్ని పరిష్కారం చేశారు, ఎన్ని చేయలేకపోయినారు, సకాలంలో ఏవి వేశారు అన్